## ఇంటర్మీడియట్ పరీక్షలు
# పకడ్బందీగా నిర్వహించాలి



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజల కోసం
కామారెడ్డి
బుధవారం 29 జనవరి 2025
www.prajajyothinews.com
పేజీలు :04

## ఉన్నత స్థానాలకు...
# కష్టపడి చదవండి: కలెక్టర్




రాజంపేట (కామారెడ్డి) జనవరి 28 (ప్రజాజ్యోతి) విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను పొందాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవం మరియు స్పోర్ట్స్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రతిరోజూ క్రమంగా చదువుకోవాలని, పరీక్షలకు కేవలం 30 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని గుర్తుచేశారు. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సరైన కోర్సులు ఎంపిక చేసుకోవాలని, లక్ష్యాన్ని నిర్ణయించుకుని దిశగా కృషి చేయాలని సూచించారు. ఉన్నత విద్యకు ప్రత్యేక కోచింగ్:

## నాలుగు కొత్త సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పోచారం



రామారెడ్డి జనవరి 28 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై బాన్సువాడ నియోజక వర్గంలో 4 పథకాల పంపిణీ కార్యక్రమాన్ని నసురుల్ల బాద్ మండలం రాముల గుట్ట, వర్ని మండలం మల్లారం గ్రామాలలో ప్రారంబించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు

## స్వయంబు బుగ్గ రామలింగేశ్వర ఆలయం

- భారీగా ఆలయానికి పోటెత్తనున్న భక్తజనం
- ఆలయ సిబ్బంది భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**రామారెడి జనవరి 28 (ప్రజాజ్యోతి)**రామారెడ్డి మండల కేంద్రంలోని మద్దికుంట గ్రామంలో అటవీ ప్రాంతంలో వెలసిన స్వయంభు రామలింగేశ్వర ఆలయానికి మాఘమా అమావాస్య సందర్భంగా ప్రతి సంవత్సరం భక్తులు వేలాది సంఖ్యలో ఆలయానికి వస్తుంటారు. ఇక్కడ ప్రత్యేక విశేషం స్వయంగా

# పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**- పశువైద్యాధికారి రాం చందర్**



**రామారెడ్డి జనవరి 28(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరము రామారెడ్డి మండలంలోని మోశంపూర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డా. మజీద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. మజీద్ మాట్లాడుతూ పాడి రైతులందరూ తమ తమ పశువులకు ఎద లక్షణాలు గమనించి సరియైన సమయంలో కృత్రిమ గర్భధారణ చేయించి తద్వారా మేలు జాతి దూడలను పొందాలని సూచించారు. ప్రస్తుతం కచ్చితంగా ఆడదూడ పుట్టే విధముగా అభివృద్ధి పరిచిన వీర్య నాలికలు మా వద్ద అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకొని ఖచ్చితంగా ఆడదుడా పుట్టే విధంగా చేసుకోవచ్చని సూచించారు. ఈ శిబిరం కి తరలి వచ్చిన పశువులకు రామారెడ్డి మండల పశు వైద్య అధికారి డా. రామచందర్ చూడి పరీక్షలు నిర్వహించారు. ఈరోజు జరిగిన శిబిరంలో 40 సాధారణ చికిత్సలు, 51 గర్భకోశ వ్యాధుల చికిత్సలు, 1 కృత్రిమ గర్భధారణ, 22 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని డా. రాంచందర్ తెలిపారు. ఇంకా ఈ శిబిరంలో శ్రీనివాసరావు వి ఎల్ వో, నారాయణ జె బి ఓ, ఆంజనేయులు, గోపాలమిత్ర సూపర్వైజర్ కృష్ణ, గోపాలమిత్ర హారిక, గ్రామ పాడి రైతులు రాజిరెడ్డి, రాములు, అనిల్ రెడ్డి, రాజు, భూమయ్య,సంతోష్ లు పాల్గొన్నారు.

# కామారెడ్డి అభివృద్ధే షబ్బీర్ అలీ లక్ష్యం: నాగరాజ్ గౌడ్



**రాజంపేట (కామారెడ్డి), జనవరి 28 (ప్రజా జ్యోతి )**కామారెడ్డి నియోజకవర్గంలో బీటీ రోడ్ల నిర్మాణం, మరమ్మతుల కోసం రూ. 4. 32 కోట్ల ఎంఆర్ఆర్ నిధులు మంజూరు కావడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధుల మంజూరుకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. సంక్షేమానికి అండగా షబ్బీర్ అలీ: ఈ సందర్భంగా నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఎల్ఓసీలు, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందించడం వంటి కార్యకలాపాల్లో షబ్బీర్ అలీ నిత్యం మద్దతుగా ఉంటారని తెలిపారు. ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని షబ్బీర్ అలీ నిరంతరం కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాల ఫలాలు అర్హులైన వారికి అందేలా దిశానిర్దేశం చేస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ముందుండే నేత: ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు వంటి పథకాలు ప్రజలకు చేరేందుకు షబ్బీర్ అలీ కృషి చేస్తున్నారని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను ప్రభుత్వం ద్వారా అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో షబ్బీర్ అలీ కీలక సలహాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. కామారెడ్డి అభివృద్ధికి కృషి:కామారెడ్డి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న షబ్బీర్ అలీకి జిల్లా ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని నాగరాజ్ గౌడ్ అన్నారు. సంక్షిప్తంగా:కామారెడ్డి నియోజకవర్గంలో బీటీ రోడ్ల కోసం మంజూరైన నిధులు, అనారోగ్య సాయం, సంక్షేమ పథకాల అమలులో షబ్బీర్ అలీ ప్రతిష్ఠాత్మక పాత్ర పోషిస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు అభినందించాయి.

## ఇంటర్మీడియట్ పరీక్షలు

# పకడ్బందీగా నిర్వహించాలి

**- కలెక్టర్ ఆదేశాలు**



**రాజంపేట (కామారెడ్డి) జనవరి 28 (ప్రజా జ్యోతి)** ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ మరియు థియరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరీక్షల తేదీలు: ప్రాక్టికల్ పరీక్షలు: 2025 ఫిబ్రవరి 3 నుండి ఫిబ్రవరి 22 వరకు 48 కేంద్రాలలో. థియరీ పరీక్షలు: 2025 మార్చి 5 నుండి మార్చి 25 వరకు 38 కేంద్రాలలో. ప్రాక్టికల్ పరీక్షలు రోజుకు రెండు సెషన్‌లుగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడతాయి. థియరీ పరీక్షలు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు జరుగుతాయి. ఆదేశాలు: విద్యుత్ అంతరాయాలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. గ్రామాల నుంచి విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ లు ఏర్పాటు చేసి, పరీక్షల నిర్వహణను పర్యవేక్షించాలన్నారు. పరీక్ష కేంద్రాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి, అత్యవసర వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రశ్నపత్రాలు మరియు జవాబు పత్రాలను సురక్షితంగా తరలించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి షేక్ సలాం, పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, విద్యా శాఖాధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత స్థానాలకు కష్టపడి చదవండి: కలెక్టర్











**రాజంపేట (కామారెడ్డి) జనవరి 28 (ప్రజాజ్యోతి)** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను పొందాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవం మరియు స్పోర్ట్స్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రతిరోజూ క్రమంగా చదువుకోవాలని, పరీక్షలకు కేవలం 30 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని గుర్తుచేశారు. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సరైన కోర్సులు ఎంపిక చేసుకోవాలని, లక్ష్యాన్ని నిర్ణయించుకుని దిశగా కృషి చేయాలని సూచించారు. ఉన్నత విద్యకు ప్రత్యేక కోచింగ్: కామారెడ్డి జిల్లాలోని 20 ప్రభుత్వ కళాశాలల్లో ఎంపిక చేసిన విద్యార్థులకు జేఈఈ వంటి ప్రవేశ పరీక్షల కోసం ఆన్‌లైన్ కోచింగ్ తరగతులను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కోచింగ్ తరగతులకు విద్యార్థులు హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. దాతల సహకారంతో అభివృద్ధి:కళాశాలకు అవసరమైన వసతుల కోసం దాతల సహకారాన్ని వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థుల కోసం నిర్వహించిన కార్యక్రమాల్లో స్థానిక డాక్టర్లు ఆర్థిక సహాయాన్ని అందించారని ప్రశంసించారు. విద్యాశాఖ అధికారుల ప్రసంగం: కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి షేక్ సలాం మాట్లాడుతూ, విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదవాలని, పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ జయకుమారి మాట్లాడుతూ, గత సంవత్సరంలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో మొదటి సంవత్సరం 45 శాతం, రెండవ సంవత్సరం 72 శాతం ఉత్తీర్ణత సాధించిందని, ఈ సంవత్సరం 80 శాతం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. క్రీడా విజయాలు మరియు సత్కారాలు: క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు కలెక్టర్ మెమెంటోలు అందజేశారు. దాతలైన డాక్టర్ జి. రవీందర్ రెడ్డి, డాక్టర్ ఆర్వింద్, డాక్టర్ కృపలను శాలువాలు, మెమెంటోలతో సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్స్ కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# కామారెడ్డి విద్యాశాఖ అధికారి పాఠశాల సందర్శన





**రాజంపేట జనవరి 28 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి డి. రాజు రాజంపేట మండలంలోని పాఠశాలను సందర్శించారు. ఎంపీపీ ఎస్. రాజంపేట తో కలిసి విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేసి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్) పై అవగాహన కలిగి, జిల్లాలోని అన్ని పాఠశాలలో దాన్ని వేగవంతం చేయాల్సిందిగా సూచించారు. డిఈవో డి. రాజు, జడ్.పి. హెచ్.ఎస్ గర్ల్స్ రాజంపేట మరియు జడ్.పి. హెచ్.ఎస్ బాయ్స్ రాజంపేట పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే కేజీబీవీ రాజంపేట పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయడం కోసం ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పూర్ణ చందర్, ఏసీజీఈ అధికారి బలరాం నాయక్, డిఈవో అసిస్టెంట్ బాలు, సీఆర్పీలు లింగం మరియు సాయి రెడ్డిలు పాల్గొన్నారు.

# బ్యాంకు లింకేజి లక్ష్యసాధనలో సమిష్టిగా కృషి చేసి పురోగతి సాధించాలి

## - జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్

**నాగిరెడ్డి పేట్,జనవరి28(ప్రజాజ్యోతి):** బ్యాంకు లింకేజి లక్ష్యసాధనలో సిబ్బంది సమిష్టిగా కృషి చేసి పురోగతి సాధించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ అన్నారు. మంగళవారం నాగిరెడ్డిపేట మండల సమాఖ్య కార్యాలయంలో ఎల్లారెడ్డి,నాగిరెడ్డి పేట,లింగంపేట్ మండలాలకు చెందిన సీసీలకు మరియు వివోఏలకు బ్యాంకు లింకేజీ మరియు మహిళా శక్తి పై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాల్లో మహిళలను గుర్తించి వారికి ఉపాధి కల్పించడం, మరియు ప్రతి గ్రామంలో మండలంలో ఆసక్తిగల మహిళలను వివిధ ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపిక చేసి వారి ద్వారా నూతన ఆదాయ కార్యక్రమాలు చేయించాలని ఆయన సిబ్బందిని కోరారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనుండడంతో బ్యాంకు లింకేజి లక్ష్యసాధనలో అందరూ సిబ్బంది సమిష్టిగా కృషి చేసి పురోగతి సాధించాలని సిబ్బందినిఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంలు రవీందర్ రావు,సుధాకర్ ఎల్లారెడ్డి ఏపీఎం ప్రసన్న రాణి, ఆయా మండలాలకు చెందిన సిసిలు వివోఏలు తదితరులు పాల్గొన్నారు.



# మాఘ అమావాస్య సందర్భంగా రాజరాజేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు

## - భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారమే చిట్యాల రాజరాజేశ్వర స్వామి

## - శివ స్వాములకు ప్రత్యేక భిక్ష కార్యక్రమం





**తాడ్వాయి జనవరి 28 ప్రజా జ్యోతి** తాడ్వాయి మండలం చిట్యాల గ్రామం లోని రేపు మాఘా అమావాస్య సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం లో ఘనంగా జాతర నిర్వహించనున్నారు. అమావాస్య సందర్భంగా రాజరాజేశ్వర స్వామి వారికి ఉదయం గణపతి పూజ, రుద్రాభిషేకం, బిల్వ పూజ రాజేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం మాఘా అమావాస్యకు , శివరాత్రికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. స్వయంభుగా వెలసిన నంది చిట్యాల రాజరాజేశ్వర స్వామి ఆలయంలో దర్శించుకున్న భక్తులకు కోరిన కోర్కెలు తీరుస్తాడని ఇక్కడ భక్తుల నమ్మకం. ఈ ఆలయంలో ప్రతి సోమవారం నాగుపాము ఆలయంలో దర్శనమిస్తుందని భక్తులు తెలిపారు. ఆలయం ముందు ఆంజనేయ స్వామి విగ్రహం దర్శనమిస్తుందని, భక్తులు కోరికలు తీర్చే అభయాంజనేయ స్వామి అని భక్తుల నమ్మకం. జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశామని, జాతరకు విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాలు ఉన్నాయని, ప్రత్యేకంగా శివ స్వాములకు బిక్షా కార్యక్రమాలు ఉన్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకోవాలని తెలిపారు.

# ఇల్లు కాలిపోయిన బాధితురాలికి ఆర్థిక సహాయం

## - ప్రభుత్వసలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్

**రామారెడ్డి జనవరి 28 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమవడంతో బొమ్మిడి శోభ అనే బాధితురాలుషబ్బీర్అలీ ని కలిసి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరగా వారిని ఓదార్చి వారికి తక్షణమే ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి సరిపడా బట్టలు మరియు సామాగ్రిని అందివ్వడం జరిగింది. వారికి ఇంద్రమ్మ ఇంటి పథకంలో ఇంటిని కేటాయిస్తామని వారి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.



# పోషణ పై అవగాహన కల్పించిన శ్రీ శక్తి గ్రామ సంఘం



**రాజంపేట జనవరి 28 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలం కొండాపూర్ క్లస్టర్‌లోని శ్రీ శక్తి గ్రామ సంఘంలో ఆరోగ్యంపై రెండో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో 5 సంవత్సరాల లోపు చిన్న పిల్లలలో పోషక లోపాలపై అవగాహన పెంచడం ముఖ్య ఉద్దేశ్యంగా సాగింది. సమావేశంలో ప్రసంగించిన వారు, పోషక లోపాల వల్ల చిన్న పిల్లలు అనారోగ్యానికి గురవుతారని, దానిని నివారించేందుకు తల్లి పాలు, వ్యాధులు రాకుండా టీకాలు, మందులు, మరియు పోషక పదార్థాలను అందించాలని సూచించారు. అలాగే, పిల్లల ఆరోగ్య సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పీర్ మెంటర్ అవగాహన: చిన్న సంఘాల లీడర్లకు పీర్ మెంటర్ విధులపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పీర్ మెంటర్‌గా సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. పాల్గొన్నవారు: ఈ సమావేశంలో కార్యదర్శి లావణ్య, కోశాధికారి కారి రాజమణి, సీసీ భాగయ్య, వీఓఏ రజిత తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన గౌడ కులస్తులందరికీ గీతా కార్మిక లైసెన్సులు అందిస్తాం

## - ఎక్సైజ్‌సూపరిండెంట్ హనుమంతరావు



**రామారెడ్డి 28 (ప్రజా జ్యోతి)** అర్హులైన గౌడ కులస్తులందరికీ గీతా కార్మిక లైసెన్సులు అందిస్తామని ఎక్సైజ్ సూపరిండెంట్ హనుమంతరావు అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో మంగళవారం జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. గౌడ కులస్తులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గౌడ సమస్యల పరిష్కారానికి జై గౌడ ఉద్యమం చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షులు రంగోళ్ళ మురళి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, ఇందూరి సిద్ధా గౌడ్, తలమడ్ల మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చట్టాలపై అవగాహన ఉండాలి

## -జిల్లా సఖీ కేంద్రం కార్యనిర్వాహకురాలు భారతి



**నాగిరెడ్డి పేట్,జనవరి28(ప్రజాజ్యోతి):** మహిళలు చట్టాలపై అవగాహన ఉండాలని జిల్లా సఖీ కేంద్రం కార్యనిర్వాహకురాలు భారతి అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కామారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారిక కేంద్రం బేటీ బచావో బేటి పడావో ప్రోగ్రాం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. గర్భ లింగ నిర్ధారణ నిషేధ చట్టం,లింగ సమానత్వం బాల్యవివాహాల,ఫోక్సో గురించి,మహిళల చట్టాలపై,శారద మిషన్ శక్తి మరియు బిబిపి స్కీమ్స్, సుకన్య సమృద్ధి యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన గురించి ఫైనాన్షియల్ మహిళలకు, పురుషులకు అవగాహన కల్పించారు. అలాగే గృహహింస చట్టం, సఖి సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 100,1930 ,1098,14567,181 ల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీ సర్ సృజన్ ,సూపర్వైజర్స్, ఏఎన్ఎం, మెయిల్ స్టాప్ ఆశ వర్కర్స్ డ్రగ్ ఎడ్యుకేటర్, మరియు గర్భిణీలు జనరల్ మహిళలు పురుషులు పాల్గొనడం జరిగింది.

# నాలుగు కొత్త సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పోచారం





**రామారెడ్డి జనవరి 28 (ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై బాన్సువాడ నియోజక వర్గంలో 4 పథకాల పంపిణీ కార్యక్రమాన్ని నసురుల్ల బాద్ మండలం రాముల గుట్ట, వర్ని మండలం మల్లారం గ్రామాలలో ప్రారంబించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి

ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ...!భారతదేశ ప్రజలందరికీ హృదయ పూర్వక 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

కులమతాలకు అతీతంగా దేశంలోని అన్ని వర్గాల ప్రజలందరూ కలిసి జరుపుకునే పండుగ గణతంత్ర దినోత్సవం అని అన్నారు.

భారతదేశ ప్రయాణానికి దిక్సూచి అయిన రాజ్యాంగాన్ని బాబా సాహెబ్ అంబేద్కర్ నాయకత్వంలోని కమిటీ 2 సంవత్సరాల 11 నెలల 8 రోజులు శ్రమించి రూపొందించింది.రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు గణతంత్ర దినోత్సవం అని కొనియాడారు.

**రైతు భరోసా....!**

రైతు సోదరుల పెట్టుబడికోసం ప్రభుత్వం రైతుభరోసా కింద ఎకరాకు 12 వేల రూపాయలు సంవత్సరానికి అందచేయబోతున్నాం, లబ్ధిదారులకు ఎకరాకు ఒక పంటకు 6 వేల రూపాయలు మంజూరి పత్రాన్ని అందచేస్తున్నం, ఈరోజు రాత్రి 12 గంటల తరువాత రైతు ఖాతాలలో జమచేయడం జరుగుతుంది,రేపు ఉదయం మీరు బ్యాంకు నుండి డబ్బులు తీసుకోవచ్చు.?

**ఇందిరమ్మ ఇళ్ళు...!**

ప్రతి ఒక్కరికి ఇల్లు కావాలి, గత ప్రభుత్వంలో కూడా ఇక్కడ నిర్మించుకున్నారు.తండాలో ప్రజాపాలన కార్యక్రమంలో ఇండ్లు లేని నిరుపేదలు దరఖాస్తు పెట్టుకున్నారు. వారికి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తాము ఈ 5 లక్షల రూపాయలు ఇంటి ఆడబిడ్డ పేరుతో పూర్తిగా ఎటువంటి టాక్సులు లేకుండా లబ్ధిదారుల బ్యాంకు ఎకౌంటులోకి జమ చేయడం జరుగుతుంది.దళితులకు,గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో 6 లక్షల రూపాయలు మంజూరు అవుతాయి అవి తిరిగి కట్టవలసిన అవసరం లేదు పూర్తిగా 100 శాతం సబ్సిడీ.

**రేషన్ కార్డు పంపిణీ...!**

రేషన్ కార్డు లేని వారు ఎంత మంది ఉన్న సరే ప్రతి ఒక్క లబ్ధిదారునికి కొత్త రేషన్ కార్డు. కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి నాణ్యమైన 6కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తాం

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా..!**భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి 12వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. ఈ ఆర్థిక సహాయం కూడా లబ్దిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరుగుతుంది.

కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, బోధన్ సబ్ కలెక్టర్ శ్రీ వికాస్ మహతో, బిర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్యామల,వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, ఆయా మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు లు,ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు,నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా పై అవగాహన సదస్సు

### నెహ్రూ యువ కేంద్రం, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్



**రామారెడ్డి జనవరి 28 (ప్రజా జ్యోతి)**మేరా యువభారత్ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం మరియు సేవా సంఘం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బాన్సువాడ పట్టణంలో రోడ్డు భద్రత పై అవగాహన సదస్సును రోడ్డు రవాణా శాఖ, హైవే పోలీస్ వారి సహకారంతో సాయి కీర్తి జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ర్యాలీ నిర్వహించి వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించే కరపత్రాలను పంచడం జరిగింది . అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఎం వి ఐ జెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ వాహనదారులు అందరూ తప్పక హెల్మెట్ ధరించాలి , 18 సంవత్సరాలు నిండిన యువత డ్రైవింగ్ లైసెన్స్ ను తీసుకోవాలి, వాహనదారులు ఇన్సూరెన్స్ ను రెన్యువల్ చేసుకోవాలి, మద్యం తాగి వాహనాలు నడపరాదు ,మొబైల్ చూస్తూ వాహనాలు నడపకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి రోడ్ సేఫ్టీ కార్యక్రమాన్ని బాన్సువాడలో వాహ నదారులకు అవగాహన కల్పించే విధంగా ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ప్రాణం కన్నా విలువైనది ఏదీ లేదు మనిషి ప్రాణాలతో ఉంటేనే జీవితంలో ఏదైనా సాధి ంచవచ్చు అలాంటి ప్రాణాలను నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్క వాహనదారులు ట్రాఫిక్ ర ూల్స్ ను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సునిల్ రాథోడ్ శ్రీనివాస్, ఏ ఎం వి ఐ ఎర్షాత్, కృషా తేజ, ఎస్ఐ తాజ్ ఉద్దీన్, కళాశాల ప్రిన్సిపాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాజివాడి శివాలయానికి భక్తుడి విరాళం



**తాడ్వాయి జనవరి 28 ప్రజా జ్యోతి** తాడ్వాయి మండలం కృష్ణాజివాడి రాజరాజేశ్వర స్వామి దేవాలయం పక్కన ఉన్న శ్రీ రాజరాజేశ్వర కళ్యాణ మండపం కు తన వంతు సహాయంగా అభివృద్ధిలో పాల్పంచుకోవడానికి విదేశాల్లో ఉన్నతన అన్న భక్తి సేవ దాతగా కామారెడ్డి నివాసైన రాజేష్ సుమారుగా రెండు లక్షల రూపాయలతో కాంక్రీట్ బెడ్ వేయించడం జరిగింది . శివాలయం గుడి ముందట భక్తులకు అసౌకర్యం కలవకుండా గుడికి ఇరువు వైపులా , సారవంతంగా కాంక్రీట్ బెడ్ వేయించడం జరిగింది. ఈ సందర్భంగా శివాలయ అభివృద్ధి సేవ కమిటీ వారు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి దాతలుగా చేస్తున్న కార్యక్రమానికి శివ అనుగ్రహం కలగాలని అలాగే అతి పురాతనమైన అతి మహిమగల శివాలయం అని, భక్తులు శివాలయం అభివృద్ధిలో పాల్పంచుకోవాలని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు దాతలుగా పాలుపంచుకొని దైవానుగ్రహం పొందాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## పోషణ పై అవగాహన కల్పించిన శ్రీ శక్తి గ్రామ సంఘం

**రాజంపేట జనవరి 28 (ప్రజా జ్యోతి)**రాజంపేట మండలం కొండాపూర్ క్లస్టర్‌లోని శ్రీ శక్తి గ్రామ సంఘంలో ఆరోగ్యంపై రెండో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో 5 సంవత్సరాల లోపు చిన్న పిల్లలలో పోషక లోపాల పై అవగాహన పెంచడం ముఖ్య ఉద్దేశ్యంగా సాగింది. సమావేశంలో ప్రసంగించిన వారు, పోషక లోపాల వల్ల చిన్న పిల్లలు అనారోగ్యానికి గురవుతారని, దానిని నివారించేందుకు తల్లి పాలు, వ్యాధులు రాకుండా టీకాలు, మందులు, మరియు పోషక పదార్థాలను అందించాలని సూచించారు. అలాగే, పిల్లల ఆరోగ్య సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పీర్ మెంటర్ అవగాహన: చిన్న సంఘాల లీడర్లకు పీర్ మెంటర్ విధులపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పీర్ మెంటర్‌గా సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. పాల్గొన్నవారు: ఈ సమావేశంలో కార్యదర్శి లావణ్య, కోశాధికారి కారి రాజమణి, సీసీ భాగయ్య, వీఓఏ రజిత తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పాఠశాలలో ఫిజియోథెరపి శిబిరం



**రామారెడ్డి జనవరి 28 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలోని భవిత వ నరుల పాఠశాల కేంద్రంలో దివ్యాం గుల కొరకు ఏర్పాటుచేసిన ఈ యొక్క పాఠశాలలో దివ్యాంగులకు ప్రత్యేక సదు పాయాలతో కూడిన విద్యను అందించే సదుద్దేశంతో ఈ యొక్క దివ్యాంగుల విద్యార్థులకు అవగాహనతో కూడిన విద్యను బోధిం చడం అదేవిధంగా వారిని ఉన్నతంగా తీర్చిదిద్ది వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ప్రత్యేకమైన బోధన శైలి తో కూడిన విద్యాబోధనను అందించడం జరుగుతుంది. అదేవిధంగా ప్రతి మంగళవారం ఫిజియోథెరపీ కి సంబంధించిన సదుపాయాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. దివ్యాంగుల పిల్లలకు ఫిజియోథెరపీ చేయించడానికి వారికి సరిగా పద్ధతిలో చికిత్స అందించడానికి డాక్టర్ వెంకటేష్, దివ్యాంగుల పాఠశాల టీచర్ సృజన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సాదాసీదాగా ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక



**నాగిరెడ్డి పేట్,జనవరి 28(ప్రజాజ్యోతి):**మండల పరిధిలోని గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ 15 వ విడత సామాజిక తనిఖీ, గ్రామ సభలలోని అంశాల నివేదికపై మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలోఎంపీడీవో ప్రభాకర్ చారీ ఆధ్వర్యంలో ప్రజా వేదిక సభ సాదాసీదాగా జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ సమక్షంలో నిర్వహించారు. క్షేత్రస్థాయిలో జరిగిన సామాజిక తనిఖీలకు సంబంధించి డిఆర్ పిఓలు ఈ సభలో 25 గ్రామాలల్లో 2023-24 సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన తనిఖీ వివరాలను అధికారులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి కారి మాట్లాడుతూ జిల్లాలో 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సుమారు 100 కోట్ల రూపాయల పనులు జరిగాయని 1,10,903 కుటుంబాలకు ఉపాధి హామీ పనులు కల్పించామని 37,97,903 పని దినాలను కల్పించామని జిల్లాలో మొత్తం వందరోజుల పనిదినాలు పూర్తి చేసిన 551 కుటుంబాలు ఉన్నాయని 73 కోట్ల 69 లక్షలు రూపాయల కూలి పనులకు వేతనంగా చెల్లించామని 19 కోట్లు రూపాయలు మెటీరియల్ పనులు జరిగాయని వారు తెలిపారు. మండలంలో 3 కోట్ల 10 లక్షల 18వేలు 237 రూపాయలు పనులు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రత్నం, ఎంపీడీవో ప్రభాకర్ చారి, ఏపీఓ సాయిలు, ఉపాధి హామీ సిబ్బంది, ఆయా

## స్వయంబు బుగ్గ రామలింగేశ్వర ఆలయం

### - భారీగా ఆలయానికి పోటెత్తనున్న భక్తజనం

### - ఆలయ సిబ్బంది భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి





**రామారెడి జనవరి 28 (ప్రజాజ్యోతి)**రామారెడ్డి మండల కేంద్రంలోని మద్దికుంట గ్రామంలో అటవీ ప్రాంతంలో వెలసిన స్వయంభు రామలింగేశ్వర ఆలయానికి మాఘమా అమావాస్య సందర్భంగా ప్రతి సంవత్సరం భక్తులు వేలాది సంఖ్యలో ఆలయానికి వస్తుంటారు. ఇక్కడ ప్రత్యేక విశేషం స్వయంగా రామలింగేశ్వర స్వామివారికి ఏకబిల్వంతో ప్రత్యేక పూజలు చేయడం అదేవిధంగా ఆలయం వద్ద ప్రాచీన కాలంలో వెలసిన నీటి గుండం వెలిసింది అని స్థానికుల సమాచారం. ఈ యొక్కనీటి గుండంలో ఈ యొక్కభాగం అమావాస్య సందర్భంగా భక్తులు పుణ్యస్నానాలు చేయడం, తదుపరి స్వామి వారిని దర్శించుకోవడం ఆనవాయితీ అదేవిధంగా ఇక్కడ విశాలమైన వాతావరణం దట్టమైన అడవి ప్రాంతం కాబట్టి భక్తుల సౌకర్యార్థం ఆలయ సిబ్బంది అన్ని రకాల సదుపాయాలతో కూడిన ఏర్పాట్లను చేయడం జరిగింది. అదేవిధంగా ఈ యొక్క ఆలయం వద్ద నిత్య అన్నదానం కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. అంతేగాక ప్రతి సోమవారం భక్తుల సౌకర్యార్థం కామారెడ్డి నుండి రామలింగేశ్వర ఆలయానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పిస్తారు. ఈ యొక్క ప్రాంగణంలో గోశాల తో పాటు, చిన్నపిల్లలు ఆడుకునేందుకు చిల్డ్రన్ పార్క్, ఆలయ ప్రాంగణంలో ఆంజనేయస్వామి ఆలయం, అదేవిధంగా జంట నాగుల ఆలయం, నిర్మించారు. ఈ మధ్యకాలంలో వృద్ధాశ్రమాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, అన్నారు. అదేవిధంగా మహాశివరాత్రికి అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహిస్తారు. ఈ యొక్క మాఘమా అమావాస్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ సిబ్బంది తెలిపారు.